
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 11 మే 2024 పేజీలు 8

# పోలింగ్‌కు... పకడ్బందీ ఏర్పాట్లు..!

- మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఈవీఎంల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఈఓ





సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ;. పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.

వివరాలు 2లో

# ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

## ఓటరు చైతన్యం పాట సీ.డీ ఆవిష్కరణ

రామాయంపేట మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి అన్నారు. రామాయంపేట మండలం రాయిలాపూర్ కు చెందిన రాయారావు విశ్వేశ్వరరావు రచించి స్వరకల్పన చేసిన ఓటరు చైతన్యం పాట సీడీ ని మెదక్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో శుక్రవారం రామాయంపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యం పరిరక్షించాలంటే, మనం అనుకున్న నాయకున్ని ఎన్నుకోవాలంటే ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలన్నారుభారత ఎన్నికల సంఘం ఇటీవల కాలంలో ఓటు హక్కు కోసం అనేక రకాలు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతం పెంపొందించడానికి కృషి చేయడానికి ఈ పాట ఎంతో ఉపకరిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి కళాకారుల బృందాలు, రెడ్ క్రాస్ సొసైటీ, జర్నలిస్టు అసోషియేష ద్వారా ఓటు హక్కు కోసం సామాజిక



కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఓటరు చైతన్యం పాట రచించి గానం చేసిన రాయరావు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పట్టణాలలో ఓటర్లలో చైతన్యం పెంచడం కోసం ఈ పాట రాయడం జరిగిందన్నారు. ఓటు వల్ల మంచి నాయకున్ని ఎన్నుకోవచ్చుని చెప్పారు.

వివరాలు 2లో

## సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





వివరాలు 5లో

## బీజేపీ నాయకునికి... బెదిరింపు ఉత్తరం

- నన్ను చట్టం ఏం పీకలేదు.
- పోలీసులు ఏం పీకలేరు.
- తప్పుడు అట్రాసిటీ కేసు పెట్టినా సిగ్గు రాలేదురా.
- మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కూడా నా మనిషి.
- నా కాళ్ళు మొక్కు లేదంటే ఖచ్చితంగా చంపిస్తా.
- నా వెంట ఎస్సై లు ఉన్నారు...మాజీ నక్సలైట్లు ఉన్నారు.
- నాకు చదువరాదు, రాయరాదు.
- పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా తప్పించుకోగలను.
- నానుండి కాక పోతే గడ్డం మోహన్ రెడ్డి తో చంపిస్తా బిడ్డా.

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ఈ నెల 5 న మండల కేంద్రంలో ప్రధాన రహదారుల వెంట గ్రామ పంచాయితీ ట్రాక్టర్ చే నీళ్ళు పట్టడం వల్ల ఇది గమనించిన బిజేపి నాయకుడు బయ్యారం రమేష్ కార్యదర్శి కి ఫోన్ చేసి ప్రజలు వేసవి కాలంలో నీళ్ళు లేక అల్లాడుతుంటే నీటిని ఎందుకు వృదా చేస్తున్నారని ప్రశ్నించిన కొద్ది నిమిషాలలోనే గ్రామ మాజీ సర్పంచ్ రంగనబోయిన రాములు

వివరాలు 2లో

# పోలింగ్‌కు... పకడ్బందీ ఏర్పాట్లు..!




మొదటిపేజీ తరువాయి...

ఇటీవలే శాసన సభ ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని సీఈఓ ప్రస్తావిస్తూ, ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలను మరింత మెరుగైన రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్ లను వేరు చేస్తూ, సంబంధిత సెగ్మెంట్లకు పంపించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినా ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి తడిసిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, విద్యుత్ వసతి, తాగు నీరు, టాయిలెట్, ఫ్యాన్లు, అందుబాటులో ఉన్న చోట కూలర్లు వంటి వసతులను కల్పించాలన్నారు. పోలింగ్ కు మరికొద్ది గంటల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, విలువైన వస్తువుల పంపిణీ వంటి వాటిపై గట్టి నిఘా పెట్టాలని, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయించాలన్నారు. మాక్ పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తితే, ఈ.సీ మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ముగ్గురు చొప్పున ఇంజినీర్లు అందుబాటులో ఉంటారని, సెక్టోరల్ అధికారులు వారిని సంప్రదించేలా చూడాలన్నారు. నిర్దేశిత సమయానికి పోలింగ్ ప్రారంభం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియ కొనసాగాలని సూచించారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈవీఎంల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, అవాంఛనీయ ఘటనలు జరిగేందుకు ఆస్కారం ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, అ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో సమావేశం లో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజా రాణి సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని నాగ్వర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు పార్టీ వీడి సీనియర్ పలువురు నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి మర్యాదపూర్వకంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు సంక్షేమా పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర రాజనర్సింహ పార్టీ లో చేరిన వారు బేగరి బిచ్చయ్య, బేగరి విట్టల్, జ్ఞాని రత్నం ,ఈయొక్క కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి అంజయ్య, నాయకులు జ్ఞానేశ్వర్, పాండు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

### ఓటరు చైతన్యం పాట సీ.డీ ఆవిష్కరణ

ఓటు వేయకుంటే సమాజంలో భాగస్వామ్యం లేనట్టే అని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... యువకులు రెట్టింపు ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ పెంచాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొని సరైన నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. చైతన్యం కోసం ఇలాంటి పాటలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.. మాటకంటే పాట ప్రజలను చైతన్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు రాయారావు సత్యదీప్ శర్మ, గాయని శర్వాణి, జిల్లా కోశాధికారి డి జి శ్రీనివాస్ శర్మ రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, కైలాస్, వి. దామోదర్ రావు, జి.డి. తిరుపతి, శ్రీకాంత్ శర్మ, సీనియర్ జర్నలిస్టులు శ్రీధర్, సత్యనారాయణ, శేఖర్, సత్యం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నాయకునికి... బెదిరింపు ఉత్తరం

మొదటిపేజీ తరువాయి...

ఎంపిటిసి భర్త మల్లయ్య ఇద్దరు కలిసి గ్రామ నడిబొడ్డున బయ్యారం రమేష్ పై దాడి చేసుకొని ఒకరి పై ఒకరు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నది అందరికీ తెలిసిందే కాని శుక్రవారం రోజున పోస్టల్ ద్వారా బయ్యారం రమేష్ కు బెదిరింపు ఉత్తరం రావడం తో కుటుంబ సభ్యులు భయాందోళనలో ప్రాణాలతో బిక్కు బిక్కు మంటూ ప్రాణాలతో భయపడుతున్నట్లు సమాచారం.ఉత్తరం ఎవరు రాశారు ఎవరు పోస్ట్ చేశారో తెలియవలసి ఉంది.ఉత్తరంలో మాత్రం మాజీ సర్పంచ్ రమేష్ ను బెదిరిస్తున్నట్లె ఉండడం వల్ల ఈ తతంగానికి మాజీ సర్పంచ్ రాములే కారణమంటూ అనుమానాలు కలుగుతున్నాయి.ఉత్తరంలో ఉన్న వివరాలు ఇలా ఉన్నాయి నన్ను చట్టం ఏం పీకలేదు ,పోలీసులు ఏం పీకలేరు అంటూ ఉండడం సంచలనం కలిగించింది.తప్పుడు అట్రాసిటీ కేసు పెట్టినా సిగ్గు రాలేదురా అంటూ, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కూడా నా మనిషీ ,నా కాళ్ళు మొక్కు లేదంటే ఖచ్చితంగా చంపేస్తానంటూ లేఖలో ఉంది.నా వెంట ఎస్సి లు ఉన్నారు,మాజీ నక్సలైట్లు ఉన్నారు,నాకు చదువురాదు, రాయరాదు,పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా తప్పించుకోగలను,నా నుండి కాకపోతే గడ్డం మోహన్ రెడ్డి తో చనిపిస్తా అంటూ ఉత్తరంలో సంచలన వ్యాఖ్యలు చేశారు.బిజ్జి చంద్రం పార్టీ మారితే ఇష్టం వచ్చినట్లు తిట్టినా నన్ను ఏం పీకింద్రు.రికార్డ్ నా ఇష్టం వచ్చినట్లు మార్చినా కలెక్టర్ కూడా నన్ను ఏం చేయలేదు అంటూ ఉత్తరంలో పలు విషయాలు వెలువడుతున్నాయి.

# ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

## బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి



చేగుంట: మేజర్ న్యూస్ ::--మోసపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలను ప్రజలకు అందించకుండ మోసం చేసిందని బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం చేగుంటలో ఏర్పాటుచేసిన రోడ్ షో కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీల పేరా తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచిందన్నారు. 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు ఈ నాటికి అమలు కాకపోవడం ఆ పార్టీ మోసపూరిత విధానాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఉచిత బస్సు హామితో మిగతా ఐదు హామీలను తుస్సు మనిపించారని ఎద్దేవా చేశారు. అయినా ప్రజల్లోకి సిగ్గు లేకుండా వచ్చి మళ్లీ ఓట్లు అడగడం విడ్డూరంగా ఉందన్నారు. 25 సంవత్సరాల పరిపాలన అనుభవం కలిగిన తాను ఎంపీగా ఎన్నికైతే ప్రజా అవసరాలను పూర్తిగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని ,ఎంపీగా గెలిచిన వెంటనే 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి ,ఉన్నత విద్య అభ్యసించే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తామని ,అదేవిధంగా తన నియోజకవర్గ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి ప్రజలకు అందిస్తానన్నారు. విద్యావంతుడినని, పరిపాలన దక్షత కలవాడనని గుర్తించిన కేసీఆర్ తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాట సమయం నుండి ఇప్పటివరకు ఉమ్మడి మెదక్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీకి అడ్డాగా నిలిచిందని అన్నారు. ఉద్యమ సమయం నుండి ఇప్పటివరకు ప్రజలు గులాబీ జెండా అభ్యర్థులకే ఎంపీగా అవకాశమిచ్చారన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేసిన గులాబీ పార్టీకే ప్రజలు పట్టం కడతారన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను తిట్టడం ఆయన పదవికి గౌరవం కాదన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ మళ్లీ ఓట్ల కోసం ప్రజల్లోకి రావడం సిగ్గుచేటు అన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో, ఎమ్మెల్యే ఎన్నికల్లో తన చేతుల్లో ఓడిపోయిన రఘునందన్ రావు ఎంపీగా పోటీ చేయడం చిత్రంగా ఉందన్నారు. మళ్లీ తమ అభ్యర్థి చేతుల్లో ఓటమిపాలు కావడం తధ్యమన్నారు .ఈ కార్యక్రమంలో చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్ ,చేగుంట మాజీ సర్పంచ్ మంచుకట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు రాజిరెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, జీవన్ రెడ్డి ,చేగుంట పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదగిరి ,నాయకులు సత్యనారాయణ, రాజు, అలీ, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందించి.. లీకేజీని బంధించి

అల్లాదుర్గం, మేజర్ న్యూస్: మిషన్ భగీరథ పైపు పగిలి నీళ్లు కలుషితం కావడంతో.. మిషన్ భగీరథ నీళ్లు కలుషితం అనే శీర్షికన శుక్రవారం సూర్య దినపత్రికలో ప్రచురితం కావడంతో సూర్య కథనానికి స్పందించిన అధికారులు అలసత్వం వహించకుండా వెంటనే పైప్ లైన్ కి తగిన మరమ్మతులు చేపట్టి యధావిధిగా నీటిని వదిలారు. దీంతో రాంపూర్ గ్రామస్తులు సూర్య పత్రికకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# హత్యాయత్నం చేసిన నిందితుని అరెస్ట్



పుల్కల్ మెజర్ న్యూస్; పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని సొంత పెద్ద నాన్నను పార తో చంపిన సంఘటన హనుమాన్ నాయక్ తండాలో జరిగినది పుల్కల్ ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం లాకావత్ రమేష్ బీడీఎల్ కంపెనీలో కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తున్నాడు అతని పెద్దనాన్న అయినా లాకావత్ కుబ్యా తన సొంత ఖాళీ ప్లాటు వద్ద ఉండగా లాకావత్ రమేష్ పాత కక్షలు మనసులో పెట్టుకొని పారతో తలపై మరియు చేతులపై కొట్టి హత్యాయత్నం చేసినాడు అని కుబ్యా కుమారుడు లాకావత్ సేనాపతి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని తెలిపారు . జోగిపేట్ సిఐ అనిల్ కుమార్ అన్ని రకాల ఆధారాలు సేకరించి నేరస్తుడైన లాకావత్ రమేష్ ని అదుపులోకి తీసుకొని విచారించగా తాను చేసిన నేరము ఒప్పుకున్నందున అతని వద్ద నుండి నేరంకు ఉపయోగించిన పారను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరచడం జరిగిందని తెలిపారు నేరస్తుని న్యాయమూర్తి జ్యూడిషల్ రిమాండ్ కు పంపారని తెలిపారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



మద్దూర్/మేజర్ న్యూస్ : కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జనగామ డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం రాయన మాట్లాడుతూ కేంద్రంలో పదేళ్లు బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి పేద ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఈ ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీని ప్రజలు ఓడించడం ఖాయమని ఆయన తెలిపారు. భారతదేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ రాముని పేరుతో రాజకీయాలు చేస్తున్నాడని అభివృద్ధి పేరుతో ఓట్లు అడగడం లేదని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు గుర్తుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. ఎంపీ ఎన్నికల్లో బిజెపి బి ఆర్ ఎస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు మేక మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి ఉట్ల శ్రీధర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కామెడీ రమణారెడ్డి, మైనారిటీ నాయకులు తాజ్ మహమ్మద్, పద్మా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు శుక్రవారం మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షట్కర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షట్కర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై అలాగే కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు చేరిన వారిలో రాములు జీవులు విజరావు సాయిలు యాకోబు బెగర్ సాయిలు గబ్రిల్ అబ్రహం దావీదు రవి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరసింహులు ప్రవీణ్ గౌడ్ సుదర్శన్ సంగయ్య చరణ్ గౌడ్ శ్రీను నాయక్ సందీప్ సాయిలు రమేష్ సీమోను కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నర్సాయపల్లిలో సిపిఎం నాయకుల ఇంటింటి ప్రచారం

మద్దూర్/మేజర్ న్యూస్ : నేడు జరిగే భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి మాట్లాడుతూ పేద ప్రజల పక్షపాతి అనునిత్యం ప్రజల కోసం పరితపించే ఎర్రజెండా ముద్దుబిడ్డ ఎండి జహంగీర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటికొండ రవి, మండల కమిటీ సభ్యులు బేజాడి మల్లారెడ్డి, సుంకోజు ప్రశాంత్, నరసయ్య, పరశురాములు, పోశయ్య, మల్లయ్య, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిజెపి నాయకుల ఇంటింట ప్రచారం



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలో శుక్రవారం జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిజెపి కార్యకర్తలు నాయకులు జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ కు మద్దతుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గెలిపించాలని కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని బాచేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం లబ్ధిదారులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిజెపి కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు గంజాయి సత్యనారాయణ వెంకట్ రెడ్డి సంతోష్ రెడ్డి మండల పార్టీ కార్యదర్శి నిరుడి రాజు ఓబిసి మండల అధ్యక్షులు శేకాలి శివ సీనియర్ నాయకులు శేకలి రాజు సతీష్ రెడ్డి హనుమాన్లు మండల ఉపాధ్యక్షులు రమేష్ సాయిలు కిషన్ రమేష్ గంజాయి రాజు సాయిలు కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా కార్మిక మతోన్మాద బిజెపిని ఓడించాలని ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదును భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సదాశివపేట పట్టణంలో పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 10 సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదు ఎమర్జెన్సీ ని మించిన నియంత్ర పోకడలు పోతుంది రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం లౌకిక విలువల మీద దాడి చేస్తుంది. మతం పేరుతో రాముడి పేరుతో ప్రజల దృష్టిని పక్కదారి మళ్లిస్తుంది అన్నారు ధరలు తారాస్థాయికి చేరుకున్నాయి గత 50 ఏళ్లలో గరిష్ట స్థాయికి నిరుద్యోగం పెరిగింది. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి దేశంలో పేదరికం విపరీతంగా పెరిగింది అన్నారు. ప్రపంచంలోనే 124 దేశాలు పరిశీలిస్తే 111 స్థానంలో ఆకలి సూచికలో మన దేశం ఉంది అన్నారు దేశంలో 32 శాతం పౌష్టికార లోపం 44 శాతం వంట గ్యాస్ కొరత, 30% మరుగుదొడ్ల సౌకర్యం లేని వారు, 41 శాతం సొంత ఇల్లు లేని వారు ఉన్నారు. దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి పైకి తెచ్చామని మోడీ ప్రభుత్వం చెప్పుకుంటుంది అదే నిజమైతే 81 కోట్ల మందికి ఉచిత బియ్యం అందజేయవలసిన అవసరం ఎందుకొచ్చిందో బిజెపి నాయకత్వం సమాధానం చెప్పాలి అన్నారు. మరొకవైపు రాష్ట్రాలు హక్కులను అధికారులను మోడీ ప్రభుత్వం అరుస్తుంది పేద కార్మిక కర్షక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో 16 లక్షల కోట్ల రూపాయలు లను పెట్టుబడుదాలకు రాయితీలు ఇచ్చిందన్నారు. ఈ ప్రభుత్వం ఆదాని అంబానీల కోసమే పని చేస్తుంది ఇండియా కూటమి లో భాగంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నీలం మదును గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రామ్ రెడ్డి సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ సిపిఎం నాయకులు టీ భూషణం అనిల్ ,ఎండీ ఇక్బాల్, టీ మల్లేశం, శ్రీనివాస్ నాగరాజు సుధాకర్, యోసబ్, నీలం మల్లేశం, ఆనంద్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# యావపూర్ గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి
## బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి మద్దతుగా ఇంటింటికి ప్రచారం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, పల్లె ప్రకృతి, వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, పింఛన్ ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కింది కాబట్టి ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి కేసిఆర్ చేసిన సంక్షేమ పథకాలను గుర్తించి ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని భారత దేశంలోనే ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని పనులు కెసిఆర్ చేసి చూపించాడు, అభివృద్ధి చేపట్టాడు, కాబట్టి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలిపారు, టిఆర్ఎస్ సంఖ్యలో పాల్గొని కారు గుర్తుకు ఓటు చేసినట్లయితే పార్లమెంటులో తెలంగాణ సమస్యలపై పార్లమెంట్లో ప్రశ్నించే గొంతు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు,

# ప్రతి విద్యార్థి ప్రణాళికతో కృషి చేస్తే తమదే విజయం

## – ప్రొఫెసర్ వి.వి బసవ రావు




కొండపాక మేజర్ న్యూస్ : విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఒక ప్రణాళికతో నే పోటీ ప్రపంచంలో విజేతలుగా గెలుస్తారని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ వి.వి బసవ రావు ప్రొఫెసర్ మల్లారెడ్డి లు అన్నారు. శుక్రవారం కొండపాక మండలం వెలికట్ట గ్రామంలోని శ్రీ కృప ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సరైన ప్రణాళికతో కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫార్మా రంగం అగ్రగామిగా ఉందని అన్నారు. ఫార్మసీ సంఘంలో నైపుణ్యత కలిగిన విద్యార్థులకు గొప్ప ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ కృప ఫార్మా కళాశాల రాష్ట్రంలోని ఒక గొప్ప గుర్తింపును సాధించేలా ముందుకు సాగుతుందని అన్నారు. కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ను ఏర్పాటు చేయడంతో పాటు ర్యాగింగ్ నియంత్రణ చర్యలను చేపట్టామన్నారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్ నియంత్రణపై పోలీసులతో అవగాహన కల్పించామని తెలిపారు. ఫార్మసీ రంగంపై విద్యార్థులకు అవగాహన కోసం ప్రత్యేక సెమినార్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫార్మసీ ఇండస్ట్రీల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు ఇండస్ట్రియల్ టూర్ నిర్వహించినట్లు తెలిపారు. గత సంవత్సరం 88% ఫలితాలతో విద్యార్థులు ఫార్మా రంగంలోకి అడుగు పెట్టారని ప్రస్తుతం వారంతా మంచి ఉద్యోగాలు చేస్తున్నారనీ, క్యాంపస్ రిక్రూట్మెంట్ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వి. మల్లారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్, కార్యదర్శి శశిధర్ రెడ్డి, డైరెక్టర్లు రామచంద్రం, రాజిరెడ్డి, భైరయ్య, రవీందర్ రెడ్డి ,రమేష్, రాజేందర్ సింగ్, మల్లారెడ్డి ,రాజేందర్ రెడ్డి , గౌరీ శంకర్ రెడ్డి, రామచంద్రం రెడ్డి, మధుసూదన్ రెడ్డి , రంగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ మంజునాథ్, వైస్ ప్రిన్సిపాల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# కాంగ్రెస్ శ్రేణుల బైక్ ర్యాలీ



బెజ్జంకి,సూర్యన్యూస్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం శుక్రవారం మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ చేపట్టి మండలంలోని చీలాపూర్,రేగులపల్లి, నర్సింహులపల్లి,ముత్తన్నపేట్, దాచారం,వీరాపూర్,లక్ష్మీపూర్, బేగంపేట్,వడ్లూరు,గూడెం గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్,బీజేపీ పార్టీల నాయకులను నమ్మి మోసపోవద్దని జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అని నినాదాలు చేస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి వెలిచాల రాజేందర్రావుకు మండల ప్రజలు అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు.రాష్ట్ర యూత్ కార్యదర్శి పులి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,అక్కరవేణి పోచయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి,రావుల నరసయ్య,శానకొండ శ్రవణ్,మంకాళి ప్రవీణ్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, లింగాల శ్రీనివాస్,మెట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సామగ్రి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల నియమావళి అమలులో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మెదక్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని సరిచూసుకొని పంపిణీ చేయాలన్నారు.





పోలింగ్ సామాగ్రి, పోలింగ్ పత్రాలు,ఇంకు ,పెన్నులు రికార్డులు, మ్యాపులు సరిచూసుకొని పంపిణీ చేయాలన్నారు. పోలింగు కు ఒకరోజు ముందు పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ, ఆర్డిఓ రమాదేవి, మెదక్ తాహసిల్దార్ శ్రీనివాస్, హవేలీ ఘనపూర్ తహసిల్దార్ నారాయణ, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేరినకలు



కొల్చారం. సూర్య మేజర్ న్యూస్, మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్దల భూమయ్య ఆధ్వర్యంలో పెద్దల నాగేశ వారి ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామస్తులు అవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి అంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న 50 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు తదితరులు భారీగా చేరారు.

# సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది. బసవేశ్వరుడు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది. బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అక్షయతృతీయ సందర్భంగా జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో కలిసి రాహుల్ రాజ్ హాజరై బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాలాలంకరణ చేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బసవేశ్వరుడు (1134?1196) హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకరని. ఆయన సమాజంలో కుల,వర్ణ, లింగ బేధాలు లేవని, అందరం సమానమేనని సుమారు గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పారు. అందుకనే బసవేశ్వరుడిని బసవన్న, బసవుడు, విశ్వగురు అని పిలుస్తారు. అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మంగా నాగరాజ్ గౌడ్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, లవన్, భానుప్రకాష్, సిద్దిరాములు, చైతా,వసతి గృహ సంక్షేమ అధికారులు మనోహర్, సుధాకర్ రెడ్డి, ప్రణయ్, మహేందర్ రెడ్డి, నవీన్, ఉమా తదితరులు పాల్గొన్నారు.





# పోలింగ్ సందర్భంగా 13న వేతనంతో కూడిన సెలవు

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ /జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు పరిశ్రమలకు ఎన్నికల సమయంలో( ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెలవు) వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారు.

# వెంకటాపూర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ప పార్టీలో బారిగ చేరికలు

కొల్చారం, సూర్య మేజర్ న్యూస్, మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్దల భూమయ్య అధ్వర్యంలో పెద్దల నాగేశ వారి అధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామస్తులు ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న 50 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు తదితరులు భారీగా చేరారు,



# వివాహ వేడుకలో పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ వివాహ వేడుకల్లో పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్త వివాహం శుక్రవారం నాడు బృందావనం ఫంక్షన్ హాల్ లో రంగ రంగ వైభవంగా జరిగింది ఈయొక్క వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం విందు భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈయొక్క కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విట్టల్, ఎంపీపీ కోప్షన్ మాజీ మెంబర్ సాతక్ పటేల్ , ప్రధాన కార్యదర్శి శంకర్, యూత్ అధ్యక్షుడు అంజి యాదవ్, నాయకులు బస్వరాజ్ పటేల్, మారుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కింగ్స్ డ్రైవిన్ ఓపెనింగ్

సదాశివపేట మేజర్మే న్యూస్ : సంగారెడ్డి జిల్లా కంది మండల పరిధిలో కింగ్స్ డ్రైవిన్ కంది మాజీ ఉపసర్పంచ్ కాజా ఖురేషి మన్మరాలు మరియమ్ మోసిన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటుచేసిన కింగ్స్ డ్రైవిన్ లో భాగంగా నోరూరించే రకాలైన ఐస్ క్రీమ్స్ కాఫీ పేస్ట్రీ పాన్ మహల్ జూస్ సెంటర్ తోపాటు నాణ్యమైన పదార్థాలతో చేయబడిన ఐటమ్స్ సప్లై చేయబడతాయని తెలిపారు. దీంతోపాటు ఫ్యామిలీ సెక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ అవకాశాన్ని సంగారెడ్డి ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కఫ్ టీ జ్ యజమాని మోసిన్ ఖురేషి మథిన్ ఖురేషి కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ బి ఆర్ ఎస్ నాయకులు కింగ్స్ యజమాని సిరాజ్ కంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఓట్ల కోసమే ఈటల బిసి నినాదం

## వికలాంగుల కార్పోరేషన్ సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఓట్ల కోసమే బిసి నినాదాన్ని ఎత్తుకున్నారని వికలాంగుల కార్పోరేషన్ సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. వనస్థలిపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే వికలాంగుల కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికలాంగుల హక్కుల రద్దుకు ప్రయత్నం చేసిన బిజెపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల హక్కులు, బిసి వసతి గృహాలలో చదువుకున్నానని చెప్పుకునే ఈటేల రాజేందర్ ఏనాడు వసతి గృహాల సమస్యలు పరిష్కరించలేదన్నారు. బిసి ముసుగులో ఉన్న ఈటెల రాజేందర్ కు ఓట్ల రూపంలో బుద్దిచెప్పాలని ఆయన కోరారు. వికలాంగులకు విద్య, ఉద్యోగ, రిజర్వేషన్ లు కల్పించిన కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఆదరించాలని, అందులో భాగంగా మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వీరయ్య తెలిపారు. కేంద్ర సర్వీసుల్లో దివ్యాంగులు పనికిరారని, మానసిక మతి స్థిమితం కోల్పోయిన భాజపాకు బుద్ది చెప్తామన్నారు. మోదీ ప్రభుత్వాన్ని బాజపాను ఈ ఎన్కిల్లో తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఐదు గ్యారంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగను మందకృష్ణ శాస్త్రిగా గుర్తిస్తున్నాం.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని ఎల్లేష్ మాదిగ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మనువాద బిజెపికి మద్దతు తెలుపుతూ అంబేద్కర్ అందించిన ఉద్యమ స్ఫూర్తిగా ద్రోహం చేస్తున్న మందకృ్ాఎష్ణ మాదిగను మందకృ్ాఎష్ణ శాస్త్రిగా గుర్తిస్తున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్, జగ్జీవన్ రావు విగ్రహం నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు అంబేద్కర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయినీ మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతున్న మనువాదుల పార్టీలో చేరి మాదిగ సమాజానికి చెడ్డపేరు చేస్తున్న మందకృ్ాఎష్ణ మాదిగ ,జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగము ద్వారా విద్యా ,ఉద్యోగ ,ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణిస్తున్న మాదిగలు బిజెపి చర్యలతో భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉందని వెల్లడించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్, మనువాద పార్టీలకు అమ్ముడుపోయిన మందకృ్ాఎష్ణ మాదిగను మనువాదులకు దత్తత ఇచ్చేశామని చెప్పారు. ఈయనకు మాదిగలకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. తమంత రాజ్యాంగ పరిరక్షణకై అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జంబుల, రాష్ట్ర కార్యదర్శి సుఖశాల సంపత్ మాదిగ, గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్ గదిపాగ అమరేందర్ మాదిగ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ శ్రీను, బైండ్ల యువసేన రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల రమేష్, నాయకులు కుంట్ల శేషాద్రి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ ఎల్ తాజ్ మోహన్రెడ్డి




జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని పలు పోలింగ్ కేంద్రాలను కమిషనర్ ఎల్ తాజ్ మోహన్రెడ్డి శుక్రవారం ఉదయం పరిశీలించారు. జవహర్నగర్లోని రచన పాఠశాల, జెడ్పిహెచ్ఎస్ బాలాజీనగర్ పాఠశాల, జెన్పిహెచ్ఎస్ పాఠశాల, ప్రైమరి స్కూల్లలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో బూత్ల వద్ద మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. దివ్యాంగుల కోసం ర్యాంపు ఎత్తుగా లేకుండా చూడాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట డీఈ మాధవచారి, ఏఈ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ పాండు, కృష్ణప్ప, కృష్ణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థం లేనివి –మిద్దెల జితేందర్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కోరారు. చంపపేట్ లోని తన కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున అమలు కాలేదని మిగతా దగ్గర అమలు అయింది అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి హామీని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కాకముందే ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. బి ఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు పదవిలో ఉన్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఎస్సీలకు మూడు ఎకరాలు, నిరుద్యోగ భృాఎతి ఎవరికి ఇచ్చారని అని ఆయన అన్నారు. బిజెపిలోని కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలు గడుస్తున్న నల్లధనాన్ని వెలికితీయకపోవడంతో పాటు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు ఇస్తానని నేటికీ వేయలేదన్నారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల అనంతరం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మిగతా 16 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజేపిలోకి చేరికలు



హైదరాబాద్, 10 మే 2024: ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారతీయ జనతా పార్టీలోకి ఇతర పార్టీలను మంచి వలసలు జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం లోని అజీజ్ నగర్ పార్టీ కార్యాలయంలో 500 మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. వారికి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసిన చేవెళ్ల ప్రజలు తన వెంట నిలిచారని అన్నారు. పోల్ మేనేజ్మెంట్ పేరిట రంజిత్ రెడ్డి చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని ఆయన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అటు కాంగ్రెస్ పార్టీకి ఇటు భారత రాష్ట్ర సమితికి కాలం చెల్లిందని అన్నారు. దేశం మొత్తం మోదీ హవా నడుస్తోందని చెప్పారు. మన రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ 12 నుండి 15 స్థానాల్లో విజయం సాధించబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయడంతోనే తాను చేవెళ్లలో రెండు లక్షల పైచిలుకు ఓట్లతో విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో కె.వి.ఆర్ గెలుపు ఖాయం - కొండా సంగీతారెడ్డి



హైదరాబాద్, 10 మే 2024: చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. శుక్రవారం ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గం జూబ్లీహిల్స్ లోని హోటల్ దస్పల్లా లో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సంబంధం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ రెండు లక్షల ఓట్ల మెజారిటీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధిస్తారని ఆమె చెప్పారు. పార్లమెంట్ సెగ్మెంట్ లోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఆయన విజయాన్ని అడ్డుకోవడం కోసం ప్రత్యర్థి పార్టీలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని, కానీ వాటన్నింటినీ తట్టుకొని నిలబడటానికి ప్రజలంతా తమ వెంట నిలిచారని సంగీతారెడ్డి తెలిపారు. మే 13న ప్రతి ఒక్కరూ తరలి వచ్చి ఈవీఎంపై రెండవ స్థానంలో ఉన్న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంతో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్కి స్వాగతం పలికిన కమ్మ సంఘం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేంద్ర కి కమ్మ సంఘ ఘన స్వాగతం పలికింది. జుబ్లీహిల్స్ నియోజకవర్గం దంబంధించి పలువురు బీజేపీ నాయకులు మోతీనగర్ వచ్చిన ఈటెలను కలిసారు. బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారీ మనోహర్, కొడిచెర్ల మహేందర్, నాగరాజు, ఆలపాటి లక్ష్మీనారాయణ, రాహుల్ దేష్పండే, గారపాటి అనంతలక్ష్మి, ఎర్రగడ్డ డివిజన్ కి చందినటువంటి బీజేపీ సీనియర్ నాయకులు గూడూరి శ్రీధర్ రెడ్డి తఫితరులు కలిసి స్వాగత్కం పలికారు. అనంతరం గూడూరి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈటెల గెలువు మల్కాజ్ గిరి కే మలువు అని, కడ్గమ్ మనుషుల మీదకి కాదు, అవినీతి అక్రమాల తౌరలు తెంచటానికన్నారు. ఒక మంచి మనిషి ని మన నియోజకవర్గానికి ఎంపీ గా భారీ మెజారిటీ తో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

చేగుంట :మేజర్ న్యూస్ :--చేగుంట మండలంలోని వివిధ గ్రామాలలోని బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు అనేకమంది దుబ్బాక కాంగ్రెస్ పార్టీ బాధ్యులు చెరుకు శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేగుంట మండలంలోని బోనాల ,కొండాపూర్, మక్కరాజ్ పేట్ గ్రామాల కు చెందిన అనేకమంది కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పుకున్నారు. బోనాల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ ఇబ్రహీంపూర్ సొసైటీ డైరెక్టర్ లక్ష్మణ్, కొండాపూర్





గ్రామానికి చెందిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జింక శ్రీనివాస్ తన అభిమానులతో కలిసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా తప్పుకున్నారు .గ్రామాలలోని అనేకమంది రైతులు ,మహిళలు ,యువకులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ, ఆ పార్టీలో చేరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, రాంపూర్ మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఏడిఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభోత్సవానికి శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రారంభించారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,రాష్ట్ర యూత్ కార్యదర్శి పులి కృష్ణ, ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,అక్కరవేణి పోచయ్య,మహంకాళి ప్రవీణ్, పర్శ సంతోష్,పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

## – ముఖ్య అతిథిగా హాజరైన రఘునందన్ రావు సతీమణి మంజులా దేవి



తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో బీజేపీ మండల శాఖ అధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు సతీమణి మాధవనేని మంజులా దేవి ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు జానకి రామ్ గౌడ్, ఉపాధ్యక్షుడు పోతరాజు నాగరాజు, కౌన్సిలర్ లక్ష్మి బాయి నర్సోజి, ప్రధాన కార్యదర్శి పోతరాజు శరత్, నాయకులు మధుసూదన్ రెడ్డి, మహేష్ గౌడ్, స్వర్గం మురళి, తాటి విట్టల్, గడ్డం రవిందర్, మధు, ప్రవీణ్ గౌడ్, బద్రి, సంపత్, కార్తీక్, సంతోష్, గట్ట అమర్, నరసింహారెడ్డి, శ్రీశైలం,మహేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ ప్రచారం



కంగ్టి, మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన కంగ్టి గ్రామంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో మాజీ జడ్పీటీసీ సర్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రారెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోహరప్ప, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# గూడెంలో బీజేపీ ప్రచారం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గూడెం గ్రామంలో శుక్రవారం బీజేపీ పార్టీ మండల కార్యదర్శి కుసుంబ పుల్లయ్య ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కు మద్దతుగా ప్రతి గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ.బీజేపీ పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల కోసం నిత్యం తపించే బండి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పుల్లయ్య కోరారు.బూత్ అధ్యక్షుడు పైడిపల్లి రాజు,పైడి శ్రీరామ్,పైడి రాజు,జాల అమరేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డ,కార్తీక్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని నాగ్వార్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు పార్టీ వీడి సీనియర్ పలువురు నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి మర్యాదపూర్వకంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు సంక్షేమా పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చెరామని తెలిపారు వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర రాజనర్సింహ పార్టీ లో చేరిన వారు బేగరి బిచ్చయ్య, బేగరి విట్టల్, జ్ఞాని రత్నం ,ఈయొక్క కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జి అంజయ్య, నాయకులు జ్ఞానేశ్వర్, పాండు, తదితరులు పాల్గొన్నారు